

# INSIGHTS

13 NOVEMBER, 2022

తరువాతి తరం సభ్యులు సమర్థవంతులు గాను శక్తివంతులు గాను అభివృద్ధి చేసి నాయకులుగా తయారు చేయటం వ్యాపారం కొనసాగించటానికి పునరుద్ధరించటానికి అత్యంత ముఖ్యం. తల్లి తండ్రులు, వరిష్ఠ తరం కుటుంబ సభ్యులు పిల్లలని సన్నద్ధం చేసేందుకు ఎటువంటి సవాళ్ళని ఎదుర్కోవాలి అనే విషయం అర్థం చేసుకోవటానికి ఆలోచిస్తూ ఉంటారు. మాట్ అల్లెన్ అనే బాబ్సన్ కళశాల అచార్యుడు ఈ విషయంలో పరిశోధన చేసారు.ఆయన చెప్పిన ప్రకారం తల్లి తండ్రులు ముందు తరం వాళ్ళకి సమర్థత, ఉద్ధరణ శక్తి పలువిధాలుగా పెంపొందించ వచ్చు.

A. అంతర్గత నియంత్రణా దృష్టి అంటే జీవితంలో జరిగే సంఘటనల పై వ్యక్తికి పూర్తి నియంత్రణ ఉంటుంది అనే విశ్వాసం, దీనికి విరుద్ధంగా జీవితం బాహ్య ప్రభావం పై అధార పడి ఉంటుంది అనే దృష్టి. తరివాతి తరం అభివృద్ధి చేసి దృఢపరచటం సాధ్యం.

1. నేను సాధించగలను అనే విశ్వాసాన్ని పిల్లలో విశ్వాసం నెలకొల్పుకోవటానికి తల్లి తండ్రులు ప్రయోగాత్మకంగా సాధించటానికి సహాయ పడాలి. అంటే ఈ ప్రతిపాదిత సిద్ధాంతం పనిచేస్తుందా లేదా అని పరీక్షించాలి.
2. వాళ్ళు ఓటమిని ఆహ్వానించగలగాలి. వైఫల్యాలని అంగీకరించాలి.వరిష్ఠ తరం డబ్బు సహాయంచేసి చిన్నవాళ్ళని ప్రతీవిషయంలో గెలిపించకూడదు. ఓటములు లేనిదే గెలుపు ఎల్లా సాధ్యం.పడిలేచే ప్రజ్ఞ ఎల్లా వస్తుంది.
3. వాళ్ళని తమ వైఫల్యాలకి ప్రత్యామ్నాయాలు కనుగొనమని అడగాలి. "నువ్వు తర్వాతఏమిచేస్తున్నావు?" "నీ తర్వాత ఆలోచన ఏమిటి" అని ప్రశ్నించాలి. ఈ విధంగా వాళ్ళు తమంత తామే పరిష్కారాలు కనుగొనే దిశగా అడుగులు వేయాలి.
4. సూక్ష్మ నిర్వహణ చేయకూడదు. తరువాతి తరం వాళ్ళకి ఏంచెయ్యాలి, ఇది సరైన మార్గం అని చెప్పకూడదు.

**B. స్వీయవ్యకిత్వ ధారణ మూలధనం.** తమ కుటుంబవ్యాపారం లో పనిచేసేవాళ్ళు, బయట పనిచేసేవాళ్ళూ తమ స్వశక్తిని శంకించుకోవటం, ఆత్మ విశ్వాసం లేకపోవటం అనుభవించవచ్చు. వాళ్ళు తమ పదవులు, విజయాలు స్వశక్తి తో సంపాదించుకొన్నవేనా, లేక కుటుంబ ప్రభావం వల్లనా అనే భావం రావచ్చు. అటువంటి ఆత్మ న్యూనతా భావాలని అధిగమించటానికి కొత్త తరం సభ్యులు తమ వ్యక్తిత్వ మూలధనం అభివృద్ధి చేసుకోవాలి. స్వశక్తిని నిరూపించుకోవాలంటే వాళ్ళూ తమ ఇంటిపేరు గుర్తించని కాలేజీల్లో చదువుకోవాలి. స్వశక్తితో సంపాదించుకొన్నాము , కుటుంబ ప్రభావం లేకుండా అనే భావన వాళ్ళలో కల్గాలి.

---



S.V.M. Sastry


### About the Writer

Sri S.V.M. Sastry, now working as Senior Consultant in Parampara Family Business Institute (PFBI) was a retired General Manager of State Bank of Hyderabad. After retirement, he joined GMR group in 2004. He was instrumental in setting up Family Office which functioned as nodal point for conducting family meetings to shape the Family Constitution, the first version of which was signed by GMR Family in 2007. There after he worked with leading legal experts to create Trusts in the names of the four family branches which were given 25% of ownership share each.